ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY భద్రాద్రి కొత్తగూడెం
BHADRADRI KOTHAGUDEM
శుక్రవారం, 16 ఆగస్టు 2024 5




పూసుగూడెం పంప్‌హౌస్-2 మోటార్ స్విచ్ ఆన్ చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి
గోదారమ్మకు చీర, పసుపుకుంకుమ సమర్పిస్తున్న సీఎం


కమలాపూర్ పంప్‌హౌస్ -3 వద్ద పూజలు చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి


బీజీ కొత్తూరులో పంప్‌హౌస్-1 వద్ద పూజలు చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రెండేళ్లలో సీతారామ పూర్తి

- ఎన్ని నిధులైనా ఖర్చుచేసి పనులు పూర్తిచేస్తాం
- మున్నేరు జలాలను సాగునీటికి మళ్లిస్తాం
- బీఆర్‌ఎస్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎప్పుడు ఒక్కసీటే
- ఇచ్చిన హామీలన్నీ ఎనిమిది నెలల్లో అమలుచేశాం
- వైరా రైతు సభలో సీఎం రేవంత్‌రెడ్డి గర్జన
- సభ విజయవంతంతో కాంగ్రెస్ నాయకులు, కేడర్‌లో జోష్

ఖమ్మం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతిప్రతినిధి)/వైరా: విదేశీ పర్యటల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 15న చేపట్టిన తొలి జిల్లా పర్యటన విజయవంతంగా సాగింది. ఉమ్మడి జిల్లా పర్యటనలో అటు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును ప్రారంభించి పంపుహౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసి గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేసే ప్రక్రియలో తొలి అడుగు వేయించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదల పట్టి ఆగస్టు 15నాటికి నీటి విడుదల చేయిస్తానని చెప్పినట్లే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నీటి విడుదల చేయించగా లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆగస్టు 15నాటికి రైతు రుణమాఫీ పూర్తి చేస్తానని ఖమ్మం జిల్లా గడ్డపైనే హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వైరా సభలో రెండు లక్షల లోపు రుణమాఫీని పూర్తి చేశారు. అటు భద్రాద్రి కొత్తగూడెం, ఇటు ఖమ్మం జిల్లాలో సీఎం కార్యక్రమాలు విజయవంతం కావడంతో మంత్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో జోష్ నెలకొంది. రైతుసభకు జనం తరలిరావడం, రేవంత్‌రెడ్డి ప్రసంగానికి కేరింతలు కొడుతూ జేజేలు పలకడంతో జిల్లాలో కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గలేదని సభ నిరూపించింది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల భారీ మెజారిటీలతో బలమైన పార్టీగా ఉన్న కాంగ్రెస్‌పార్టీకి వైరా సభతో అదే ఇమేజ్ కనిపించింది. భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, రైతులు, మహిళలు సభకు తరలివచ్చారు.

బీఆర్‌ఎస్, బీజేపీలపై సీఎం విమర్శనాస్త్రాలు..

వైరా సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష బీఆర్‌ఎస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. పదునైన మాటలతో తీవ్రంగా గర్జించారు. తాను హామీ ఇచ్చినట్లు ఈ జిల్లా గడ్డపైనే ఆగస్టు 15నాటికి రుణమాఫీ చేసిన చూపించానన్నారు. తాము రుణమాఫీ చేయలేమని సవాల్ చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు ఆ సవాల్‌కు కట్టుబడి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేస్తే సిద్ధిపేటకు పట్టిన చీడపీడ వదిలిస్తామన్నారు. రాజీనామా చేస్తే ఈసారి ఎలా గెలుస్తారో చూస్తామన్నారు. ఆయన రాజీనామా చేయకపోతే ఏట్లో దూకి చావాలని, అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన ప్రాజెక్టులు, కేటాయింపులు, అవినీతి, అక్రమాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చర్చకు వస్తారని, బీఆర్‌ఎస్ నుంచి కేసీఆర్ వస్తారో, కేటీఆర్, హరీశ్‌రావు వస్తారో తేల్చుకోవాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, బీజేపీలను బొంద పెట్టడం ఖాయమని, ఆ సంగతి తాను చూసుకుంటాన్నారు. ప్రజలు ప్రజాప్రభుత్వానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్‌ఎస్ అడ్రస్ లేదని, పది అసెంబ్లీ స్థానాల్లో 2014, 2018, 2023లో కేవలం ఒక్కస్థానంలోనే గెలుపొందారన్నారు. ఈ సారి గెలిచిన ఆ ఒక్క ఎమ్మెల్యే కూడా ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్‌లోకి వచ్చారన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్ని వేల కోట్లయినా నిధులు వరదలా పారించి 2026 ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టు పూర్తిచేయించి పూర్తి ఆయకట్టుకు నీరు అందిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. తెలంగాణలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం పాలన సాగుతోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపామని, కృష్ణా, గోదావరి జలాలతో జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. మున్నేరుపై గ్రావిటీ ద్వారా 32 టీఎంసీల నీరు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారని, దీనిపై సమగ్రంగా పరిశీలన చేసి కార్యరూపం దాలుస్తామని తెలిపారు. అదేవిధంగా డోర్నకల్, కురవి మండలాలకు సీతారామ ద్వారా 15 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు. ఎనిమిది నెలల ప్రజాపాలనలో గ్యారంటీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. ప్రతినెలా జీతాలు చెల్లించలేని దుస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామన్నారు. 90రోజుల్లో 30వేల ఉద్యోగాలు కలిపించామని, డీఎస్సీ ద్వారా 11వేల ఉద్యోగాల భర్తీ చేయబోతున్నామన్నారు. గ్రూప్-1, 2, 3 తదితర నియామకాల ద్వారా ఈ ఏడాది 65వేల ఉద్యోగాలు కల్పించబోతున్నామని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్‌కు దడవబోమని, మోదీకి బెదరబోమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులు రూ.2లక్షల రుణమాఫీతో స్వేచ్ఛావాయువులు పీల్చుతున్నారన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రకటించారు. మొత్తం మీద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లా పర్యటన విజయవంతం కావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.


వైరా సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి
సభకు హాజరైన మహిళలు


ప్రాజెక్టుల అక్రమాలపై చర్చకు సిద్ధం
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
6


'సీతారామ' ఓ చారిత్రక ఘట్టం
వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


ఎన్ని కష్టాలెదురైనా హామీల అమలు
రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
6


బీఆర్‌ఎస్ హయాంలో ఇందిరా, రాజీవ్‌సాగర్ నిర్వీర్యం
నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

అట్టహాసంగా పంపుహౌస్‌ల ప్రారంభం
6

జయహో రైతు సభ

- అంచనాలకు మించి విజయవంతమైన సీఎం వైరా సభ
- నేతల ప్రసంగాలకు అనూహ్య స్పందన


పవిత్రాలను తీసుకొస్తున్న వైదిక సిబ్బంది

నేడు రామయ్యకు పవిత్రారోపణం

భద్రాద్రి రామాలయంలో పవిత్రాధివాసం

భద్రాచలం, ఆగస్టు 15: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం పవిత్రాధివాసం కార్యక్రమాన్ని అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్రాలకు అధివాసం చేసి శ్రీసీతారామచంద్రస్వామిని అందులోకి ఆవాహన గావించి పవిత్రాధివాసం నిర్వహించారు. అంతకుముందు విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్ఠ, చతుస్థానార్చనం, బింబం, కుంభం, మండలం తదితర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం యాగశాలకు పవిత్రాలను తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. బుధవారం పవిత్రోత్సవాలకు అంకురార్పణ గావించగా ఐదు రోజులపాటు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. శుక్రవారం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక స్నపనం నిర్వహించి ఆలయంలో ఉండే ధ్రువమూర్తుల నుంచి ప్రతి దేవతామూర్తికి, ఆలయశిఖరాలకు, పవిత్రాలను ధరింపజేస్తారు. కాగా గురువారం నుంచి 19వరకు నిత్యకల్యాణాలను నిలిపివేశారు.

స్వామివారిని దర్శించుకున్న సీఎం కార్యదర్శి

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొనగా దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ఆలయం తరపున శాలువ, స్వామి వారి ప్రసాదం అందజేశారు.

స్వాతంత్ర్యం.. ఎందరో మహానుభావుల

త్యాగఫలం

- సంపదను సృష్టించి ప్రజలకు పంచడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం..
- రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధి
- మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయం
- కొత్తగూడెం స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



వివరాలు : 7లో

ప్రజాహితమే ప్రభుత్వ లక్ష్యం

- ఎనిమిది నెలల్లో చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శం
- జిల్లాలో రూ.5,689కోట్ల రైతు రుణమాఫీ
- మహిళలకు పెద్దపీట వేస్తున్నాం
- ఖమ్మం స్వాతంత్ర్య వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న డిప్యూటీ సీఎం, కలెక్టర్, సీపీ

వివరాలు : 7లో

'నక్సల్స్‌కు దూరంగా ఉండాలి'

151 బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ కుమార్

చర్ల, ఆగస్టు 15: ఏజెన్సీ గ్రామాల ప్రజలు నక్సల్స్‌కు దూరంగా ఉండాలని సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ కుమార్ అన్నారు. గురువారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ధర్మారం గ్రామంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామంలోని మూడు హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు సైకిల్స్, పుస్తకాలు, బ్యాగులు పెన్నులు అందజేసి మాట్లాడారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి మావోయిస్టులు ఇదే ధర్మారం క్యాంప్‌పై కాల్పులకు తెగబడ్డారు. జవాన్లు అప్రమత్తంగా వ్యవహరించి ఎదురు కాల్పులు జరపడంతో మావోయిస్టులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాగా బలగాలు ధర్మారం గ్రామంలో సివిక్‌యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో సెకండ్ కమాండెంట్స్ శిండేనితిన్ శివదాస్, శుబం కుమార్ మహోరియా, కె, సౌమ్య, అబిషేక్ చౌదరి తదితరులు ఉన్నారు.



లక్ష్మీపురంలో భూముల పరిశీలన

ఇంటర్నేషనల్, గురుకుల భవన నిర్మాణ స్థలాల సర్వే

బోనకల్, ఆగస్టు 15: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో గురువారం అర్కిటెక్చర్ ఇంజనీరింగ్ అధికారులు మండలంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో భూములను పరిశీలించారు. మండలానికోక ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటులో భాగంగా హైదరాబాద్ నుంచి అధికార బృందం మండలంలో పర్యటించారు. లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 220లో 7 ఎకరాల భూమిలో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటుకు, అదే విధంగా 401 సర్వే నంబర్‌లోని 20 ఎకరాల భూమిలో ఇంటిగ్రేటేడ్ గురుకులాల సముదాయ భవనాన్ని నిర్మించేందుకు గానూ అనువైన భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు మనోజ్ కుమార్, నితీన్, గంగ, తహసీల్దార్ పున్నం చందర్, ఆర్ఐ లక్ష్మణ్, సర్వేయర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.


లక్ష్మీపురంలో భూములను పరిశీలిస్తున్న అధికారులు

వైరాను టూరిజం, ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలి

● సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ వినతి

వైరా, ఆగస్టు 15: వైరాను టూరిజం, ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ కోరారు. గురువారం వైరాలో జరిగిన మూడోవిడత రూ.రెండులక్షల రుణమాఫీ విడుదల, రైతు భారీ బహిరంగ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ స్వాగతోపన్యాసం చేశారు. వైరా రిజర్వాయర్‌ ఆనకట్టను అలాగే పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, దీన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వైరాను ఐటీ హబ్‌గా కూడా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయస్థాయి సమీకృత గురుకుల విద్యాసంస్థను అలాగే డిగ్రీ కాలేజీని, ఐటీడీఏ కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. పరిసర గ్రామాలతో ఏర్పాటుచేసిన వైరా మునిసిపాలిటీలో డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉందని, రోడ్లు కూడా నిర్మించాలని అవసరమైన చర్యలు చేపట్టి మునిసిపాలిటీని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. పైసా నష్టపరిహారం చెల్లించకుండా రాజీవ్‌ లింక్‌ కెనాల్‌కు భూములిచ్చిన రైతుల పాదాలకు తాను నమస్కరిస్తున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే ఆరైతులకు పెద్ద మొత్తంలో పరిహారం చెల్లించేందుకు సీఎం పెద్దమనస్సు చేసుకోవాలని కోరారు. ఆతర్వాత కూడిన వినతిపత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే అందజేశారు.

'సీతారామ'తో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు

- పంప్‌హౌస్‌ ప్రారంభంతో జన్మధన్యం
- రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చరిత్ర
- ఆరు గ్యారెంటీలను అమలు చేయటం గర్వకారణం
- రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి

అశ్వాపురం ఆగస్టు 15: సీతారామా ప్రాజెక్ట్‌తో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున సీతారామా ప్రాజెక్ట్‌ను ప్రారంభించటంతో జన్మధన్యమయ్యిందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బీజీ కొత్తూరు వద్ద సీతారామా ప్రాజెక్ట్‌ మొదటి పంప్‌హౌస్‌ను ఆయన అధికారికంగా ప్రారంభించారు. పైలాన్‌ను ఆవిష్కరించి, మోటార్‌ స్విచ్‌ ఆన్‌ చేసిన అనంతరం గోదావరి జలాలకు హారతి ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం సీతారామా ప్రాజెక్ట్‌కు రూ.8వేల కోట్లు ఖర్చుచేసినా ఒక్క ఎకరాకు నీరందించలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో సీతారామా ప్రాజెక్ట్‌కు మరో పదివేల కోట్లరూపాయలు ఖర్చు చేసి ప్రతిఎకరాకు నీరందిస్తామన్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయటం దేశంలోనే చరిత్ర గా మిగిలిపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మలనాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో పాటు ఇన్‌చార్జ్‌ మంత్రిగా తాను, ఇరిగేషన్‌ శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు సీనియర్‌ మంత్రులుగా టీం వర్క్‌ చేసి రాష్ట్రంలో ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అమరవీరులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్‌ శాఖ ప్రిన్సిపల్‌ సెక్రటరీ ప్రశాంత్‌ పాటిల్‌, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇరిగేషన్‌ సలహదారు పెంటారెడ్డి, ఈఈ వెంకటేశ్వర్‌రెడ్డి,అశ్వాపురం తహసీల్దార్‌ స్వర్ణ, ఎంపీడీవో వరప్రసాద్‌, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, మండల కాంగ్రెస్‌ అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, ప్రాజెక్ట్‌ డీఈ శ్రీనివాస్‌ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి

సీఎం సభ సైడ్‌ లైట్స్‌



వైరా, ఆగస్టు 15: వైరాలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూడోవిడత రూ.రెండులక్షల రుణమాఫీ రైతు బహిరంగ సభలో కొన్ని సైడ్‌లైట్స్‌..

- సీఎం రేవంత్‌రెడ్డి హెలీకాప్టర్‌ సాయంత్రం 3.36గంటలకు ల్యాండ్‌ అయింది.
- రూ.3.45గంటలకు వేదికపైకి వచ్చారు.
- షెడ్యూల్‌ కంటే ముఖ్యమంత్రి పర్యటన గంట ఆలస్యంగా జరిగింది. మధ్యాహ్నం 2.45గంటలకు వైరా రావల్సి ఉండగా వేదికపైకి గంట ఆలస్యంగా 3.45గంటలకు వచ్చారు.
- 5.33గంటలకు రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌ వైరా నుంచి టేకాఫ్‌ అయింది.
- సీఎం సభావేదిక పైకి వచ్చిన సమయంలో ఆయనకు పుష్పగుచ్చాలు అందించి సన్మానించేందుకు నాయకులు పోటీ పడటంతో సెక్యూరిటీ సిబ్బంది అందరిని పక్కకు నెట్టివేశారు.
- మంత్రి కోమటిరెడ్డి కూడా ఒకరిద్దరు నాయకులను పక్కకు నెట్టి వేశారు.
- కొత్తగూడెం కాంగ్రెస్‌ నాయకుడు కోనేరు సత్యనారాయణ(చిన్ని) రేవంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించేందుకు వెళ్తుండగా సెక్యూరిటీ సిబ్బంది బలవంతంగా పక్కకు నెట్టివేశారు. ఆతర్వాత నచ్చజెప్పి రేవంత్‌రెడ్డికి శాలువా అందించారు.
- రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో జిల్లా మహిళా కాంగ్రెస్‌ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆయన నుదుటున కుంకుమ దిద్దారు. ఆతర్వాత మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి, ప్రభుత్వ చీఫ్‌ సెక్రటరీ శాంతికుమారికి కూడా కుంకుమ బొట్లు పెట్టారు.
- భట్టి విక్రమార్క ప్రసంగిస్తున్న సమయంలో రేవంత్‌రెడ్డి, పొంగులేటి, కోమటిరెడ్డి జోకులు వేసుకుంటూ నవ్వుతూ ఉల్లాసంగా కన్పించారు.
- భట్టి విక్రమార్క కుర్చీ నుంచి పడిపోయిన న్యాప్‌కిన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి తీసి భట్టి కుర్చీపై వేశారు.
- ఇల్లెందు ఎమ్మెల్యే పేరును పాయం వెంకటేశ్వర్లుగా సంబోధించిన రేవంత్‌రెడ్డి ఆతర్వాత ఆయన పేరును కోరం కనకయ్యగా సంబోధించారు.
- చీఫ్‌ సెక్రటరీ శాంతికుమారి దూరంగా కూర్చున్న కలెక్టర్‌ ముజమ్మిల్‌ఖాన్‌ను తన దగ్గరకు పిలిపించి పలు సూచనలు చేశారు.
- ప్రసంగాల సమయంలో రైతులనుంచి అనూహ్య స్పందన లభించింది.
- రైతులకు రూ.రెండులక్షల రుణమాఫీ చెక్కు పంపిణీ సమయంలో స్టేజీ మీద నాయకులు గుమ్మిగూడటంతో చీఫ్‌ సెక్రటరీ శాంతికుమారి పక్కకు వెళ్లిపోయారు.
- వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలకు చెందిన స్టాల్స్‌ను ఏర్పాటుచేసినప్పటికీ అధికారులు మినహా సీఎం, మంత్రులు సందర్శించలేదు.
- సీఎం రావడానికి కొన్నినిమిషాల ముందు ఓవైపు సభాప్రాంగణంలోని కుర్చీలు ఖాళీగా కన్పించాయి. సీఎం రావడంతోనే పరిసరాల్లో ఉన్న రైతులు, ప్రజలు తరలిరావడంతో సభాప్రాంగణం నిండిపోయింది.

'సీతారామ'పై బీఆర్‌ఎస్‌వి పచ్చి అబద్ధాలు

- ఎంపీ రాఘురాంరెడ్డి ధ్వజం
- మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టితోనే ప్రాజెక్టు పూర్తి

కూసుమంచి, ఆగస్టు 15: ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టుపై బీఆర్‌ఎస్‌ నాయకులు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం కేవలం 20శాతం మాత్రమే పనులు చేసిందని, బీఆర్‌ఎస్‌ హాయాంలోనే 80శాతం పనులు అయినట్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 19వేల కోట్లలో బీఆర్‌ఎస్‌ రూ.7వేల కోట్లు ఖర్చుచేసిందని, 40శాతం పనులు మాత్రమే చేసిందని తెలిపారు. కాంగ్రెస్‌ అధికారంలోకి వచ్చిన మూడునెలల కాలంలో 500కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. రెండేళ్లలో మొత్తం ప్రాజెక్టుల పూర్తిచేసి నీళ్లు అందించనున్నట్లు తెలిపారు. సీనియర్‌ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టారని అన్నారు. తుమ్మలపైనా కూడా కామెంట్‌ చేశారని అన్నారు. రైతు రుణమాఫీ హామీని నిలబెట్టుకుంటున్నట్లు ఎంపీ తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడునెలల్లో అన్ని గ్యారంటీలను అమలు చేసిన ఘనత ఉందన్నారు. బీఆర్‌ఎస్‌ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేకపోయారని అన్నారు. పక్కా ఇళ్లు కానీ, రుణమాఫీ కానీ చేయలేకపోయరని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు తమను పనిచేయనియ్యాలని, మంచి చేస్తే చేయనియ్యాలని అడ్డుకోవడం తగదని హితవు పలికారు. అధికారం నుంచి దించి ఇంట్లో కూర్చోబెట్టినా బుద్ధిరావడం లేదని విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కూసుమంచి క్యాంపుకార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎంపీ రఘురాంరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ రఘురాంరెడ్డి

ఇద్దరి హామీలు నెరవేరిన వేళ

● ఆగస్టు 15 నాడే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల వాగ్దానాల అమలు

ఖమ్మం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతిప్రతినిధి:): ఒకరు ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి.. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం రోజు నాటికి పూర్తిస్థాయి రైతు రుణమాఫీ చేస్తామని ఖమ్మం జిల్లాలోనే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం సభలో డెడ్‌లైన్‌ ప్రకటించారు. అన్నట్లుగానే ఆగస్టు 15నాడు వైరా సభలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసి చూపించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.31వేల కోట్లు రుణమాఫీ కార్యక్రమానికి ఆగస్టు 15రోజే వేదికగా నిలిచింది. కాగా జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసంపూర్తిగా ఉన్న సీతారామ ఎత్తిపోతలను ఏన్కూరు రాజీవ్‌లింక్‌ కెనాల్‌ ద్వారా ఆగస్టు 15న ముఖ్యమంత్రి చేతులమీదుగా స్విచాన్‌ చేసి నీరు విడుదల చేస్తానని, కృష్ణా పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలు పంపిస్తామని గత రెండునెలలుగా పదేపదే చెబుతూ వచ్చారు. ముఖ్యమంత్రితో మాట్లాడి భద్రాచలంలో హామీ తీసుకోవడం, నిధులు విడుదల చేయించడం, భూసేకరణ జరగకముందే రైతులను ఒప్పించి పగలు రాత్రి రాజీవ్‌కెనాల్‌ పూర్తి చేయించారు. మూడు పంపుహౌస్‌లను ట్రయల్‌రన్‌లకు సిద్ధం చేశారు. చైనాలోని షాంగై కంపెనీ పంపుహౌస్‌ల సాంకేతిక నిపుణులను కేంద్ర రాష్ట్ర అధికారులతో మాట్లాడి వీసాలు మంజూరు చేయించి రప్పించారు. ట్రయల్‌రన్‌ పూర్తి చేయడంతో ఆగస్టు 15న ముఖ్యమంత్రి చేతులమీదుగా సీతారామ ఎత్తిపోతల నుంచి గోదావరి జలాలను రాజీవ్‌ లింక్‌కెనాల్‌కు వదిలి సాగర్‌ ఆయకట్టుకు అనుసంధానం చేశారు. ఇద్దరి హామీలు ఆగస్టు 15రోజునే నెరవేరింది.

సాగునీటి ప్రాజెక్టుల అక్రమాలపై చర్చకు సిద్ధం

● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



గత పదేళ్ల బీఆర్‌ఎస్‌ పాలనలో సీతారామ, కాళేశ్వరం ప్రాజెక్టుల్లో రూ.వేల కోట్ల అవినీతి, అక్రమాలు జరిగాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆయా అక్రమాలపై తానూ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎక్కడికైనా చర్చకు వస్తామని, ఇందుకు మాజీమంత్రి హరీష్‌రావు సిద్ధంగా ఉన్నారా అని వైరా సభలో సవాల్‌ విసిరారు. దేశంలో కనీవినీ రీతిలో వ్యవసాయ రంగానికి రూ.72వేల కోట్లు కేటాయించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సీతారామ ప్రాజెక్టు ను తమ మానసపుత్రికగా చెప్పుకుంటున్న కేటీఆర్‌, హరీష్‌రావులు దశాబ్దకాలంలో ఎందుకు చుక్కనీరు కూడా అందించలేదన్నారు. కాంగ్రెస్‌ పాలనలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖరరెడ్డి రుద్రంకోట వద్ద ఇందిరసాగర్‌కు దుమ్ముగూడెం వద్ద రాజీవ్‌సా గర్‌కు శంకుస్థాపన చేసి పనులు చేపట్టారని, కానీ వాటి డిజైన్‌ మార్చి సీతారామ ప్రాజె క్టుగా బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందన్నారు. రాజీవ్‌సాగర్‌కు రూ.10,600కోట్ల నిధులు కేటాయింస్తే రూ.889కోట్లు ఖర్చుచేశారని, ఇందిరాసాగర్‌కు రూ.10,824 కోట్లు కేటాయిస్తే రూ.1068 కోట్లు ఖర్చుచేశారని తెలిపారు. మిగులు నిధులు విడుదల చేయకుండా డిజైన్లు మార్చి మొత్తం ప్రాజెక్టునే కనుమరుగు చేశారని ఆరోపించారు.రూ.22వేల కోట్లు దోపిడీ చేసేందుకు డిజైన్ల మార్పిడి పేరుతో రైతులను మోసం చేశారని ఆరోపించారు. బీఆర్‌ఎస్‌ రూపొందించిన దోపిడి పథకంలో వేల రూ.కోట్లు వృధా కావద్దనే లక్ష్యంతోనే తాము పంపులను నడిపించి వైరా వరకైనా సాగునీరు ఇవ్వాలని రూ.75కోట్ల వ్యయంతో రాజీవ్‌ లింక్‌కెనాల్‌ను నిర్మించామని తెలిపారు.

'సీతారామ' ప్రారంభం ఓ చారిత్రక ఘట్టం

● వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ప్రారంభం ఓ చారిత్రక ఘట్టమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మన పోటీ పక్కరాష్ట్రాలతో కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగా తెలంగాణ రైతుల, యువకులు, మహిళలు ప్రపంచంతో పోటీపడే స్థాయిలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వైరా సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఒకే పంట కాలంలో ఒకే నెలలో ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర లేదన్నారు. రూ.31వేల కోట్ల పంట రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు మాఫీ చేసి చూపించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. పట్టుబట్టి సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రైతు రుణమాఫీ చేసి చూపించారన్నారు. శ్రీరాముడు చంద్రుడి సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ నేరవేర్చారన్నారు. వైరా గడ్డపై రైతు రుణమాఫీ పండగ జరిగిందన్నారు. ఒక పక్క సాగర్‌ జలాలతో గోదావరి జలాల్ని అనుసంధానం చేయటంతో పాటు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ పూర్తి ఒకే వేదికపై జరగటం ఓ చారిత్రక ఘట్టమన్నారు. సీఎం రేవంత్‌ ప్రభుత్వానికి పక్క రాష్ట్రాలతో పోటీ కాదన్నారు. ప్రపంచంతోనే పోటీ ఉందని సీఎం చెప్పిన మాటలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శమన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగర్‌ నీటితో గోదావరి జలాలను అనుసంధానం చేయడం ఖమ్మంజిల్లా రైతుల అదృష్టమన్నారు. సీతారామ ప్రాజెక్టు కోసం చిన్న, సన్నకారు రైతులు భూములు త్యాగం చేశారని, కాంగ్రెస్‌ ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో ఎస్సీ, బీసీ, మైనార్టీ, గిరిజన రైతులు ప్రభుత్వం పరిహారం చెల్లించకుండానే తమ వ్యవసాయ భూములను అప్పగించారని మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా రైతుల పక్షాన కాంగ్రెస్‌ ప్రభుత్వం నిలబడిందన్నారు. 'సీతారామ' పూర్తికోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర, జిల్లా అధికారులు ఎంతో కృషి చేశారని తెలిపారు. పలు దఫాల్లో రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాజెక్టు పనులను పరిశీలించి పెండింగ్‌ వంతెనలు పూర్తి చేసి ఎంతో సహకరించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రతి తండ్రి, ప్రతి తల్లీ, ప్రతి కుటుంబం రుణం తీర్చుకుంటామన్నారు.

ఇందిరా, రాజీవ్‌సాగర్‌లను

నిర్వీర్యం చేసిన బీఆర్‌ఎస్‌ సర్కార్‌

● నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



దివంగత సీఎం వైఎస్‌ఆర్‌ ఇందిరా, రాజీవ్‌ సాగర్‌ ప్రాజెక్టులు ప్రారంభిస్తే బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం అసమర్థతతో వాటిని నిర్వీర్యం చేసిందని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్‌. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. రూ.7,500కోట్లు ఖర్చుచేసినా సీతారామ ద్వారా ఉమ్మడి జిల్లాలోని ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా 2026 నాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7లక్షల ఎకరాలకు నీరు అందిస్తామన్నారు. 75ఏళ్ల దేశ స్వాతంత్ర్య చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణలో కాంగ్రెస్‌ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపిందన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిందని, కానీ బీజేపీ ప్రభుత్వం మాత్రం పైసా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. గతంలో ఉన్న బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం రూ.1లక్ష రుణమాఫీ ప్రకటించి ఐదేళ్లు సాగదీసి రైతులను మోసం చేసిందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో రైతులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఇరిగేషన్‌శాఖ మంత్రిగా సీతారామా ప్రాజెక్టు పంపుహౌజ్‌ పనులు ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నట్లు ఉత్తమ్‌ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్ల కాంగ్రెస్‌ పార్టీకిఎప్పటికి కృతజ్ఞత ఉంటుం దన్నారు.

సీతారామతో 60టీఎంసీల గోదావరి జలాలు వాడుకునే అవకాశం

పూసుగూడెం వద్ద విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్‌ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టును 2026 ఆగస్టు 15 నాటికి పూర్తిస్థాయిలో నిర్మిస్తామన్నారు. తద్వారా ఉమ్మడి జిల్లాల్లోని పది నియోజకవర్గాల్లో ఆయా ప్రాంతాల పరిస్థితులనుబట్టి తప్పనిసరిగా నీరందిస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా 60టీఎంసీల గోదావరి జలాలను వాడుకునే అవకాశం ఉందన్నారు. త్వరలో దీనిపై క్లియరెన్స్‌ వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది కొత్తగా 6లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పిస్తూ ఐదేళ్లలో 30నుంచి 35లక్షల ఎకరాలకు పలు ప్రాజెక్టు ద్వారా సాగునీటిసౌకర్యం కల్పిస్తామన్నారు.

కష్ట, నష్టాలు ఎదురైనా హామీల అమలు

● రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



గతంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖరరెడ్డి కృష్ణా, గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తే గత పదేళ్ల కాలంలో ప్రభుత్వం చుక్కనీరు కూడా అందించలేదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శిం చారు. ఇప్పుడు కాంగ్రెస్‌ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక సీఎం చేతుల మీదుగా సాగునీటిని వదిలే అవకాశం లభించిదని పే ర్కొన్నారు. వరంగల్‌ డిక్లరేషన్‌ హామీని అ మలుచేశారని తెలిపారు. అన్ని ఆర్థిక సమస్యలను అదిగమించి రూ.2లక్షల రుణమాఫీ హామీని అమలుచేసి తీరామన్నారు. ఇప్పటివ రకు రూ.31వేలకోట్లు రైతుల ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు.

కమీషన్లు, దోపిడీ కోసమే గత ప్రభుత్వంలో పనులు

పూసుగూడెం వద్ద విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వంలో కమీషన్లు, దోపిడీ కోసమే పనులు చేపట్టారన్నారు. గోదావరి జలాలను కృష్ణాబేసిన్‌కు తరలించడం కాంగ్రెస్‌ ప్రభుత్వం పేటెంట్‌ అని పేర్కొన్నారు.

జయహో రైతు సభ

వైరా, ఆగస్టు 15: ఖమ్మం జిల్లా వైరాలో గురువారం మూడోవిడత రూ.రెండులక్షల రుణమాఫీ, రైతు భారీ బహిరంగ సభ అంచనాలకు మించి విజయవంతమైంది. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అలాగే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్‌.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ రైతు బహిరంగ సదస్సుకు వైరా నియోజకవర్గం సహా ఖమ్మం, సత్తుపల్లి, మధిర, ఇతర ప్రాంతాల నుంచి రైతులు, ఇతర వర్గాల ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌ అధ్యక్షతన ఈ బహిరంగ సదస్సు జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జిల్లాకు చెందిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ఉద్వేగభరిత ప్రసంగాలకు సభికుల నుంచి జైజైధ్వానాలు మిన్నంటాయి. రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లనుద్దేశించి చేసిన విమర్శలకు సభికుల నుంచి అనూహ్య స్పందన లభించింది. భట్టి విక్రమార్క సైతం తాను వైరాలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్నానని, ఇక్కడి నుంచే అంచెలంచెలుగా ఎదిగి ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రిగా పదవులు చేపట్టి రైతులకు రూ.31వేల కోట్ల రుణాలను రద్దు చేసే అవకాశం లభించటం మీ బిడ్డగా ఈ ప్రాంతానికి తనకు లభించిన అదృష్టమని చేసిన వ్యాఖ్యలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. అలాగే మత్రులు తుమ్మల, పొంగులేటి ప్రసంగాలకు కూడా మంచి స్పందన లభించింది.

సీతారామ ప్రాజెక్టు పంపుహౌజ్‌లను ప్రారంభించిన రేవంత్‌రెడ్డి, మంత్రులు వైరా సభావేదిక వద్దకు రావడానికి ముందు పెద్ద గ్యాలరీ మాత్రం పూర్తిగా నిండగా మిగిలిన రెండు గ్యాలరీలు పలుచగా నిండాయి. అయితే రేవంత్‌రెడ్డి, మంత్రులు రావడానికి కొద్దినిమిషాల ముందే అనూహ్యంగా రైతులు, ప్రజలు తరలిరావడంతో అన్ని గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. దాంతో ఈ సభ ఊహించినదానికంటే మిన్నంగా విజయవంతమైంది. వ్యవసాయ, వ్యవసాయేతర అనుబంధ రంగాలకు



సీఎం రేవంత్‌కు బొట్టు పెడుతున్న కాంగ్రెస్‌ నాయకురాలు



చెందిన 30కిపైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ చీఫ్‌ సెక్రటరీ శాంతికుమారి, రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రిన్సిపల్‌ సెక్రటరీ రఘునందన్‌రావు, ఖమ్మం కలెక్టర్‌ ముజమ్మిల్‌ఖాన్‌, ఖమ్మం కార్పొరేషన్‌ కమిషనర్‌ అభిషేక్‌ అగస్త్య రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సత్తుపల్లి, అశ్వారావుపేట, పినపాక, భద్రాచలం, ఇల్లెందు, డోర్నకల్‌ ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వరరావు, తెల్లం వెంకట్రావ్‌, కోరం కనకయ్య, రామచంద్రనాయక్‌, ఖమ్మం, మహబూబాబాద్‌ ఎంపీలు రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాంనాయక్‌, కార్పొరేషన్‌ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మువ్వా విజయ్‌బాబు, జిల్లా కాంగ్రెస్‌, మహిళా కాంగ్రెస్‌ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌, దొబ్బల సౌజన్య, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్‌, మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్‌ మాజీ వైస్‌చైర్మన్‌ బొర్రా రాజశేఖర్‌, మునిసిపల్‌ చైర్మన్‌ సూతకాని జైపాల్‌, నాయకులు కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, దాసరి దానియేలు, ఏదునూరి సీతరాములు, నలమల వెంకటేశ్వరరావు, బేబీ స్వర్ణకుమారి, నాగసీతరాములు, పణితి సైదులు, కట్ల సంతోష్‌, దొడ్డా పుల్లయ్య ఇంకా అనేకమంది నాయకులు పాల్గొన్నారు.

అంతకు మందు సీతారామ ఎత్తిపోతల పథకం ప్రారంభంలో భాగంగా బీజీ కొత్తూరులో జిల్లా ఇన్‌చార్జ్‌ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొదటి పంపుహౌజ్‌ను ప్రారంభించి నీటిని విడుదలచేయగా రెండో పంపుహైజ్‌ను ములకపల్లి మండలం పూసుగూడెం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్విచాన్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు పాలు పంచుకున్నారు. ముకలపల్లి మండలం కమలాపురంలోని మరో పంపుహౌజ్‌ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించడంతో సీతారామ నుంచి గోదావరిజలాలు కృష్ణా పరివామక ప్రాంతంవైపు పారడంతో జిల్లా రైతుల్లో ఆనందం నెలకొంది. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న కలను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో సఫలం చేశారు. ఆగస్టు 15న నీటిని విడుదల చేస్తామని ప్రకటించినట్టుగానే నీటిని విడుదల చేశారు.

అట్టహాసంగా

సీతారామ పంపుహౌస్‌ల ప్రారంభం

- గోదావరి జల్లాలకు సీఎం, మంత్రుల పూజలు
- పాల్గొన్న తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్‌, కోమటిరెడ్డి

అశ్వారావుపేట/ములకలపల్లి/కొత్తగూడెం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు, ములకలపల్లి మండలం, పూసుగూడెం, కమలాపురంలో ఉమ్మడి జిల్లా ప్రజల దశాబ్ధాల కలైన సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను సీఎం రేవంత్‌రెడ్డి సహ మంత్రులు ప్రారంభించారు. పంప్‌హౌస్‌ లను ఎత్తిపోసిన గోదావరి జలాలకు నేతలు పూజలు చేశారు. గురువారం మద్యాహ్నం 12-45గం.ల ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో పూసుగూడెం పంపుహౌస్‌-2కి చేరుకున్నారు. అక్కడ ప్రభుత్వ ప్రభాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలతో కలసి సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ప్రారంభించారు. అనంతరం పంపుహౌస్‌లో మోటార్లును ఆన్‌ చేసి, పంపు హౌస్‌నుంచి బైటకు వచ్చిన గోదావరి నీటికి పూజలు చేశారు.

ప్రాజెక్టుల రీడిజైన్‌ పేరుతో గత పాలకుల దోపిడీ

అనంతరం పంపు హౌస్‌వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎం మంత్రులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందరర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టుల రీడిజైనింగ్‌ పేరుతో నిర్మాణ వ్యయ అంచనాలు పెంచుకుని గత ప్రభుత్వం కమీషన్ల కోసం పంపులు, మోటార్లు పెట్టిందని ఆరోపించారు. రీడిజైన్‌ పేరుతలో నిధులు దోపిడీ చేశారని ఆరోపించారు. గత నాలుగేళ్లుగా సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌కు విద్యుత్‌ కనెక్షన్‌ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే కష్టబడి నీరు పారేలా చేశామన్నారు. ఇకపై కృష్ణా జలాలు రాకపోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీరు అందే అవకాశం ఉందన్నారు. పొరుగున ఉన్న నల్లగొండ జిల్లాతో నీటి పంచాయతీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లా ఆయకట్టుకు నీరు అందిస్తామన్నారు. వారు వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్న తమను మాజీమంత్రి హరీష్‌రావు అభినందించకపోయిన పర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దన్నారు. కమలాపురం పంపుహౌస్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించగా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్ట్‌ మొదటి పంప్‌హౌస్‌ను ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌ రెడ్డి స్విచ్‌ఆన్‌ చేసి ప్రారంభించారు. సీఎంకు ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్లం బాలరాజు, ఐడీసీ చైర్మన్‌ విజయ్‌బాబు, జిల్లా కలెక్టర్‌ జితేష్‌ వి పాటిల్‌, ఇరిగేషన్‌ సీఈ శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌కుమార్‌ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

గత ప్రభుత్వ వైఫల్యాలను సరిచేస్తున్నాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ములకలపల్లి మండలం, కమలాపురం వద్ద ఏర్పాటు చేసిన సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌-2ని గురువారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇరిగేషన్‌ అధికారులు, జిల్లా కలెక్టర్‌ జితేష్‌ వి పాటిల్‌తో కలసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజాధనాన్ని పూర్తిగా దుర్వినియోగం చేసిందన్నారు. రూ.1,450కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రీడిజైన్‌ పేరుతో రూ.18వేల కోట్లకు అంచనాలు పెంచి, రూ.8వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా గత ప్రభుత్వం నీరివ్వలేకపోయిందన్నారు. గత ప్రభుత్వంలో ఖర్చు చేఇసన నిధులు వృధా కాకుండా తమ ప్రభుత్వం సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో సాగునీటిని అందించాలని ప్రయతినంచి సీతారామ ప్రాజెక్టు పనులు చేపట్టామన్నారు.

మేము నీళ్లు చల్లుకోవడానికి రాలేదు..

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కాంగ్రెస్‌ ప్రభుత్వం నిరంతరం ప్రజలకోసమే పనిచేస్తోందని, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు రైతులకు రుణమాఫీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి నీటిని తీసుకురావడం చారిత్రక ఘట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ప్రారంభంతో తన జీవితం ధన్యమైందన్నారు. పూసుగూడెం ప్రాజెక్టు ప్రారంభోత్సవం అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ తాము నీళ్లు చల్లుకోవడానికి రాలేదన్నారు. చిల్లర మాటలతో చేసే రాజకీయాలకు విలువ లేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు కేసీఆర్‌, హరీష్‌రావు తమ ప్రభుత్వంలో ఎందుకు నిధులు కేటాయించలేదన్నారు. సీఎం రేవంత్‌ సహకారంతో సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి నీటిని సాగుకు అందించడం, సంక్షోభం సమయంలో నాగార్జున్‌ సాగర్‌ ఆయుకట్టుకు ఇబ్బంది లేకుండా అయుకట్టు స్థిరీకరణకు ఉపయోగడేలా చేయాలనే తన చిరకాల కోరికను కాంగ్రెస్‌ ప్రభుత్వం ఆధ్వర్యంలో సాధించగలిగామన్నారు. అంతేకాక ఏకంగా రూ.31వేల కోట్ల రూపాయలు రైతురుణమాఫీ చేసి కాంగ్రెస్‌ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు.

ప్రజాహితమే ప్రభుత్వ లక్ష్యం

- ఎనిమిది నెలల్లో చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శం
- ప్రభుత్వ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నాం
- ఖమ్మం స్వాతంత్ర్య వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతిప్రతినిధి): రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాహితమే లక్ష్యంగా పని చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో భట్టి విక్రమార్క పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో తొమ్మిది నెలల క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం సాగు నీటి రంగంలోనూ, అభివృద్ధిలో, రైతులకు, మహిళలకు చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం కింద పాలేరు లింక్ కాలువను 47,381 ఎకరాల కొత్త అయకట్టుకు సాగునీటిని కల్పించేందుకు ఈ రోజే శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. దేశంలో కనీవినీ ఎరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల వరకూ రైతులకు రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. దీంతో అన్నదాతలు నేడు పండుగ జరుపుకొంటున్నారన్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొదటి, రెండు విడతల్లో లక్షన్నర వరకు ఉన్న రుణాన్ని మొత్తం 91 వేల 799 మంది రైతన్నలకు రుణమాఫీ చేశామన్నారు. ఇచ్చిన హామీని పరిపూర్ణం చేసేందుకు మూడో విడతగా రూ.1.5 లక్షల నుంచి రూ.2లక్షల వరకు రుణమున్న రైతన్నలకు రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లా వైరా నుంచి నేడు ప్రారంభించామన్నారు. దీని ద్వారా 3.38 లక్షల రైతు కుటుంబాలకు రూ.5,689.20 కోట్ల రుణమాఫీ జరుగుతుందని భట్టి తెలిపారు.

రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడంతోపాటు, ఈ పథకం కింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచి అమలు చేస్తున్నామన్నారు. ప్రతీ నిరుపేదకు సొంత ఇంటి కల నిజం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఖమ్మం జిల్లాలో 2లక్షల 32 వేల 587 మందికి లబ్ధి చేకూరుతోందన్నారు. గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్లలోపు వినియోగదారులకు జిల్లాలో ఇప్పటి వరకూ 2లక్షల 36వేల 160జీరో బిల్లులు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2లక్షల 36వేల 160కుటుంబాలు ఈ పథకంతో లబ్ధి పొందారన్నారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాల కోసం ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని బల్లేపల్లి, రఘునాదపాలెం మండల కేంద్రంలోని 40ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందన్నారు. త్వరలో భవనాల నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. జిల్లాలోని సత్తుపల్లి, పాలేరులలో నర్సింగ్ కళాశాల మంజూరై, పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఇలా విద్య - వైద్యాన్ని రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు అందించాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో అభివృద్ధిని మరింత పరుగులు పెట్టించి తెలంగాణ రూపురేఖలు మార్చనున్నామని భట్టి స్పష్టం చేశారు. అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సమరయోధులను ఆయన సత్కరించారు. ఆ తర్వాత చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఆ తర్వాత ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, శిక్షణ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ, అటవీశాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్, ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, సాధురమేష్‌రెడ్డి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్‌తో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

నిబంధనల మేరకే తాము పనిచేస్తాం

● తహసీల్దార్ రాజు



మాట్లాడుతున్న తహసీల్దార్ రాజు

వేంసూరు, ఆగస్టు 15: నిబంధనల మేరకు తాము పనిచేస్తామని తహసీల్దార్ ఎంఏ.రాజు స్పష్టం చేశారు.. ఇటీవల జరిగిన ప్రజావాణిలో అమ్మపాలెం గ్రామానికి చెందిన లోక చిన్న నాగమ ణి అనే యువతి ఎకరం పొలానికి పట్టా చేయాలని దరఖాస్తు చేసింది. తన తండ్రి లోక గోపయ్య ఎకరం పొలం రాసి ఇచ్చాడని, తన పేరు రికార్డుల్లో ఎక్కించి పట్టా చేయాలని ప్రజావాణిలో కోరుతూ సోషల్‌మీడియా ద్వారా నానా హంగామా చేసింది. ఈ విషయమై గురువారం రెవెన్యూ కార్యాలయానికి చిన్ననాగమణి రాగా స్పందించిన తహసీల్దార్ విచారణ చేస్తామని తెలిపారు. రికార్డుల ప్రకారం ఎకరం భూమి నాగమణి సోదరుడు లోక వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యుల పేరుతో ఉందని పేర్కొన్నారు.

'ప్రతిభను పెంపొందించుకుంటేనే భవిష్యత్'

సత్తుపల్లిరూరల్, ఆగస్టు15: విద్యార్థులు తమలోని ప్రతిభను పెంపొందించుకుంటేనే ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించుకోవచ్చునని కెనరా బ్యాంక్ సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ ఎం.జ్యోత్స్న అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ బాలికలకు రూ.24వేల విలువైన స్కాలర్‌షిప్‌లను మెరిట్ ద్వారా ఎంపిక చేసిన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్‌కే.చాంద్‌పాషా, హెచ్‌ఎంలు వీర్ల సరోజిని, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణారావు, సత్యనారాయణరెడ్డి, పద్మావతి, ఇందిర, పద్మజ, యుగంధర్, హరిలాల్, కే.వెంకటేష్, బ్యాంక్ సిబ్బంది రామకృష్ణ, ఏడుకొండలు పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మి వ్రతం

● పలు దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

ఖమ్మం ఖానాపురంహవేలి ఆగస్టు 15: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ఆలయాల్లో శ్రావణ రెండో శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శ్రావణమాసంలో రెండో శుక్రవారం వరాలు ప్రసాదించే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడానికి మహిళా భక్తులు సన్నద్ధమయ్యారు. ఇండ్లల్లో వరలక్ష్మీ వ్రతాలకు అవసరమైన పూజా సామగ్రి, పూలు కొనుగోలు చేసేందుకు భక్తులు తరలిరావడంతో మార్కెట్ సందడిగా మారింది. సకల శుభాలు, అఖండ సౌభాగ్యాలు ప్రసాదించే వరలక్ష్మి వ్రతానికి విశేషప్రాధాన్యత ఉంది. అన్ని మాసాల్లో కన్నా శ్రావణమాసం శివకేశవులతో పాటు లక్ష్మీదేవికి ప్రీతికరమైనది స్కంద పురాణంలో సైతం శివుడు పార్వతీదేవికి వరలక్ష్మీ వ్రతం ప్రాముఖ్యతను గురించి వివరించారు. వ్రతం ఆచరించి తోటి మహిళలకు పసుపు, కుంకుమలు అందజేసి ఆశీస్సులు తీసుకుంటారు. చారుమతి కథను చదువుకొని ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు.

పూల, పండ్ల ధరలకు రెక్కలు

వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని మార్కెట్‌లో పూలు, పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి. కిలో చామంతి పూలు. రూ.1,000, బంతి పూలు రూ.400, మల్లెపూలు రూ.800, గులాబీ ఒక్కొక్కటి రూ.10 చొప్పున విక్రయించారు.

'సిఫారస్' ప్రశంసలు!

- వివాదం లేపిన ప్రశాంసా పత్రాల పంపిణీ

రఘునాథపాలెం, ఆగస్టు 15: పని తీరు ఆధారంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అందించే ప్రశాంస పత్రాలు రఘునాథపాలెం మండలంలో వివాదం లేపాయి. మండలంలో పారిశుద్ధ్య నిర్వాహణ పడకేయడంతో జిల్లాలోనే అత్యధిక డెంగీ కేసులు నమోదు జరిగాయి. మండల కేంద్రం నుంచి మారుమూల గ్రామ పంచాయతీల వరకు పర్యవేక్షణపై విమర్శలు వెలువడుతున్నాయి. సీజనల్ వ్యాధుల సమయంలో కీలకంగా బాధ్యతలు నిర్వహించాల్సిన పంచాయతీ కార్యదర్శులు గ్రూప్ 1 పరీక్షల కోసం అనారోగ్య సెలవులపై ఒకరి తర్వాత మరోకరు వెళ్తున్నారు.

పని కావాలని కోరిన కూలీలకు నూతనంగా ఉపాధి జాబ్‌కార్డులు ఇవ్వకుండా ఉన్న జాబ్‌కార్డులను తగ్గించి తక్కువ లక్ష్యాలను చూపించి ఎక్కువ పని దినాలు చేశామని లెక్కల మ్యాజిక్‌లు చేసిన అధికారులకు ప్రశాంస పత్రాలు దక్కాయి. గత నెలలో మండల స్థాయి సమావేశంలో పనితీరు సరిగా లేదని మంత్రి తుమ్మల హెచ్చరించిన ఉద్యోగులే ప్రశాంస పత్రాలను అందుకోవడం చర్చనీయాంశంగా మారింది.

ఎందరో మహానుభావుల త్యాగ ఫలం

● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కొత్తగూడెం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎందరో మహనీయుల త్యాగ ఫలమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సంపదను సృష్టించి ప్రజలకు పంచడమే కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధి సాధిస్తుందని ఉద్ఘాటించారు. భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రగతిమైదానంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో కాంగ్రెస్ పాలనలో జిల్లా సాధిస్తున్న ప్రగతిని వివరించారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలన్నదే కాంగ్రెస్ పాలన లక్ష్యమన్నారు. జిల్లాలో 2023-24 యాసంగి కాలానికి 1లక్షా 77వేల 646 మంది రైతులకు 268 కోట్ల 16 లక్షల 88వేల రైతు భరోసా పథకంలో భాగంగా నిధులను నేరుగా రైతుల ఖాతాలో జమచేశామన్నారు. రైతుబీమా కింద మరణించిన 645 రైతు కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున రూ.32కోట్ల 25 లక్షల ఆర్థిక సాయాన్ని అందించామన్నారు. పంట రుణమాఫీ పథకంలో భాగంగా 2024లో మొదటి విడత లక్ష వరకు 28,018మంది రైతులకు రూ.132 కోట్ల 6లక్షల 83వేలు, రెండో విడతలో ఒక లక్షా యాభైవేలు వరకు రుణం ఉన్న 16,377 మంది రైతులకు రూ.137కోట్ల 21లక్షల 96వేల రుణమాఫీ చేశామన్నారు. వైరా సభలో మూడో విడత రూ.2లక్షల లోపు రుణమాఫీ చేశామన్నారు.

పామాయిల్ సాగు చేసే రైతులకు డ్రిప్ ఏర్పాటుకు ఎస్సీ, ఎస్టీలకు నూరు శాతం, ఇతరులకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. పామాయిల్, కోకో పంట సాగులో రాష్ట్రంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రథమస్థానంలో ఉండటం గర్వకారణమన్నారు. గోదావరి జలాల సద్వినియోగంతో రెండు పంటలకు పుష్కలంగా సాగునీరందించేందుకు రూ.13వేల 58వేల కోట్లతో సీతారామ ఎత్తిపోతల పథకం చేపట్టామన్నారు. అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామం వద్ద 36.57టీఎంసీల నీటి నిల్వతోపాటు 320 మేగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధనకు సీతమ్మసాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు చేపట్టామన్నారు.

జిల్లాలో 73 సహకార సంఘాల్లో 3,296 మంది సభ్యులున్నారని, మత్స్యకారుల అభివృద్ధి పథకంలో భాగంగా 740 చెరువుల్లో కోటి76లక్షల 99వేల 400 చేపపిల్లల పెంపకం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో 6 వ్యవసాయ మార్కెట్ల పరిధిలో 34,650మెట్రిక్ టన్నుల సామర్థ్యపు గోదాములు నిర్మించామన్నారు. నాబార్డు సహకారంతో రూ.36కోట్లతో 60వేల మెట్రిక్ టన్నులు సామర్థ్యం కలిగిన 19 గోదాంలు నిర్మించామన్నారు.

పేదలకు అండగా నిలవాలని గృహజ్యోతి పథకం తెచ్చామని, జిల్లాలో గృహజ్యోతి పథకానికి లక్షా 56వేల 480 మంది అర్హులుగా నిలిచారన్నారు. ఇందులో ఒక లక్షా 43వేల 25మందికి జీరో బిల్లుల ద్వారా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు పరుస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నామన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి తుమ్మల

మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తున్నామన్నారు. మణుగూరు, భద్రాచలం, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మహిళాశక్తి క్యాంటీన్లను ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మొదటి మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లాంఛనంగా ప్రారంభించారన్నారు. రూ.500లకే గ్యాస్ ఇస్తున్నామని, జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు 3,500 చొప్పున ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించనున్నామని తెలిపారు.

అనంతరం వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి తిలకించారు. ప్రతిభావంతులైన ప్రభుత్వ ఉద్యోగులకు సర్టిఫికెట్లను బహూకరించారు. స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ వేడుకలో కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావ్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

● ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, ఆగస్టు 15: గిరిజనుల సంక్షేమం, విద్య, వైద్యరంగాల్లో వారికి తోడ్పాటునందిస్తూ, గిరిజన ఆచార సంప్రదాయాలను భవిష్యత్ తరాల వారికి అందించడమే లక్ష్యంగా ఐటీడీఏ పని చేస్తుందని ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సాంస్కృతిక కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజు, డీడీ మణెమ్మ, ఈఈ తానాజీ, జీసీసీ డీఎం దావూద్, ఎస్‌వో భాస్కర్, హెచ్ఎన్‌టీసీ ఉదయ్‌కుమార్, ఆర్వోఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏసీఎంవో రమణయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసా ప్రత్రాలు అందిస్తున్న ఐడీడీఏ పీవో రాహుల్

బాధితులతో మర్యాదగా మెలగాలి: ఐజీ



ఐజీకి పూలమొక్కను అందజేస్తున్న ఎస్పీ

కొత్తగూడెం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పోలీస్‌స్టేషన్‌లకు వచ్చే బాధితులతో పోలీసులు మర్యాదగా మెలగాలని మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆ యన సందర్శించారు. ముందుగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఐజీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికా రు. ఈ కార్యక్రమంలో ఎస్పీతోపాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్, కొత్తగూడెం డీఎస్పీ అబ్దు ల్ రెహమాన్, సీఐ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యం

● సింగరేణి చైర్మన్ బలరాం

రుద్రంపూర్, (సింగరేణి) ఆగస్టు 15 : సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం స్థానిక ప్రకాశంస్టేడియం గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సింగరేణి సెక్యూరిటి సిబ్బందిచే గౌరవవందనం స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో త్వరలో నూతన ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దేశంలోని విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును సరఫరా చేస్తున్నామని తెలిపారు. రానున్న ఐదేళ్లలో 10 నూతన ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామన్నారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితోపాటు విద్యుత్, సోలార్ విద్యుత్ రంగాలవైపు పయనిస్తుందన్నారు. సింగరేణి కార్మికులతోపాటు కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నూతనంగా కార్మికులకు క్వార్టర్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు వృత్తినైపుణ్యాన్ని పెంపొందించడంతోపాటు పని సమయాలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ఉద్యోగులకు, కార్మికులకు అవార్డులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వీకే. శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డి, సత్యానారాయణరావు, జీఎంలు బీఆర్. దీక్షితులు, సామ్యూల్ సుధాకర్, కవితానాయుడు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరించిన సింగరేణి చైర్మన్ బలరాం

ఆకట్టుకున్న స్టాల్స్



స్టాల్స్ పరిశీలిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

కొణిజర్ల, ఆగస్టు 15: వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. సభకు వచ్చిన ప్రతి ఒక్కరూ స్టాల్స్‌ను తిలకించి ముగ్ధులయ్యారు. మొత్తం 30రకాల స్టాల్స్‌ను వ్యవసాయ, ఉద్యాన, పాడిపరిశ్రమ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్‌ను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, కమిషనర్ అభిషేక్ అగస్త్యా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు తుమ్మల యుగంధర్, రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, వ్యవసాయశాఖ జా యింట్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్ స్టాల్స్‌ను పరిశీలించారు.

కేఎంసీ పంపు అపరేటర్‌పై గంజాయి ముఠా దౌర్జన్యం

ఖమ్మం సంక్షేమ విభాగం, ఆగస్టు 15: గంజాయి మత్తులో ఉన్న ముఠా ఖమ్మం నగర పాలక సంస్థలో పనిచేసే పంపు అపరేటర్‌పై దౌర్జన్యం చేసిన సంఘటన బుధవారం ఖమ్మంలో చోటు చేసుకొంది. ఎన్ఎస్‌పీ క్యాంపులోని ఆర్‌టీవో కార్యాలయం వెనుక ఉన్న గిరిజన వసతిగృహం సమీపంలోని ఖమ్మం నగర పాలక సంస్థకు చెందిన తాగునీటి సరఫరా నీటి ట్యాంకు ఉంది. అయితే వర్షాకాలం కావడంతో కేఎంసీ అధికారులు ఇటీవల కాలంలో తాగునీటి ట్యాంకు చుట్టూ శుభ్రం చేయించారు. ఇదిలా ఉంటే తాగునీటి పంపు లైన్ వాల్స్ మార్చేందుకు కేఎంసీ పంపు అపరేటర్ ఆ ప్రాంతానికి వెళ్లగానే, గంజాయి మత్తులో ఉన్న ముగ్గురు వ్యక్తులు పంపు అపరేటర్‌ను దూషిస్తూ దౌర్జన్యం చేశారు. దీంతో పంపు అపరేటర్ చేసేదేమిలేక అక్కడి నుంచి వెనుదిరిగాడు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేయండి

● ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



విద్యార్థులకు దుప్పట్లు అందిస్తున్న ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఆగస్టు15: ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో సేవలను భవిష్యత్‌లో కార్యక్రమాలు విస్తృతం చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో 300మంది నిరుపేదలు, విద్యార్థులకు దుప్పట్లు, టవల్స్, 500బిస్కట్ ప్యాకెట్లను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు నిర్వహకులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో ఆషా స్వచ్ఛంద సేవాసంస్థ ఫౌండర్ డాక్టర్ మట్టా దయానంద్, కొత్తూరు ప్రభాకరరావు, వందనపు అభిరామ్, వర్షిణి, రోషన్, కొత్తూరు సత్యనారాయణ, గుండు ఉమామహేశ్వరరావు, సత్యబాబు, పొలిశెట్టి శివకుమార్, పసుమర్తి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఫీవర్‌తో 6 నెలల బాలుడి మృతి



రిక్కి(ఫైల్)

బోనకల్, ఆగస్టు 15: వైరల్ ఫీవర్‌తో ఆరు నెలల బాలుడు మృతి చెందిన సంఘటన బోనకల్‌లో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గద్దల రాజశేఖర్ కుమారుడు రిక్కి(6 నెలలు) రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. కొత్తగూడెంలోని అత్తారింట్లో భార్య, కుమారుడు ప్రస్తుతం ఉన్నారు. మంగళవారం నుంచి బాలుడికి జ్వరం రాగా ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైరల్ ఫీవర్‌తో పాటు డెంగీ లక్షణాలు కూడా ఉండటంతో పరిస్థితి విషమించి మృతి చెందాడు. చిన్నారిని బోనకల్‌కు తీసుకు రాగా తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తున్న తీరు అందరిని కంటతడి పెట్టించింది.

మనోవేదనతో వృద్ధుడు..

కామేపల్లి, ఆగస్ట 15: తనకున్న వ్యవసాయ భూమి పోతుందేమోనని మనోవేదనతో ఓ వృద్ధుడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..తాళ్లగూడెం గ్రామానికి చెందిన కొమ్మినబోయిన నాగయ్య(75)కు తాళ్లగూడెం గ్రామంలో ఉన్న భూమి కోర్టు తగాదాల్లో ఉంది. ఈ కారణంగా భూమి వస్తుందో రాదోనని దిగులుతో రెండుమార్లు గుండెపోటుకు గురైయ్యాడు. పలు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. గురువారం మరోసారి గుండెపోటు రావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. భార్య కోటమ్మ పరిస్థితి కూడా బాగోలేదని తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహన్ని బీఆర్ఎస్ నాయకులు అంతోటి అచ్చయ్య పుచ్చకాయల బాబు, శెట్టి శ్రీనివాస్, ముత్యం రామకృష్ణ, అంగడాల అనంతరాములు, సీపీఐ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల కృష్ణ సందర్శించి నివాళులర్పించారు.

ట్యాంకర్‌ను ఢీకొట్టిన టిప్పర్: క్లీనర్ దుర్మరణం

పెనుబల్లి, ఆగస్టు 15: ఆగి ఉన్న ట్యాంకర్‌ను టిప్పర్ ఢీకొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లంకపల్లి గ్రామసమీపంలోతల్లాడ-దేవరపల్లి జాతీయ ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లంకపల్లి గ్రామసమీపంలో ఆగి ఉన్న తారు ట్యాంకర్‌ను, సత్తుపల్లి వైపు నుంచి కొత్తగూడేనికి బొగ్గు తీసుకువెళ్తున్న టిప్పర్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రాంపురం గ్రామానికి చెందిన టిప్పర్ క్లీనర్ రాజమల్లు(60) అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ కిషోర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. టిప్పర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన రాజమల్లు మృతదేహాన్ని బయటకు తీసేందుకు వీఎంబంజర్ ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో రెస్క్యూటీం నాలుగు గంటల పాటు శ్రమించారు. వీఎంబంజర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భద్రాద్రి దేవస్థానం విశ్రాంత ఏఈవో ప్రభాకర్..



ప్రభాకర్(ఫైల్)

భద్రాచలం, ఆగస్టు 15: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం విశ్రాంత ఏఈవో ప్రభాకర్(62) హైదరాబాద్‌లో గురువారం మృతి చెందాడు. దేవస్థానంలో సుదీర్ఘకాలం పని చేశారు. గురువారం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆకస్మాత్తుగా మృతి చెందారు. ఆయనకు కుమార్తె ఉన్నారు. ఆయన మృతికి దేవస్థానం అధికారులు, ఉద్యోగులు సంతాపం తెలిపారు.

ముసుగు తొలగించారు. మళ్లీ వేశారు

- స్వాతంత్ర్య దినోత్సవం రోజు మధిరలో మాజీ ప్రధాని పీవీకి అవమానం



మధిర, ఆగస్టు 15: మధిర ప్రధాన రహదారిలో దశాబ్దంన్నర క్రితం దివంగత కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలూరు పురుషోత్తం నిర్మించిన పీవీ విగ్రహానికి స్వాతంత్ర్య దినోత్సవం రోజు అవమానం జరిగింది. విగ్రహం నిర్మించి 15సంవత్సరాలుపైగా అవుతుండటంతో బీజేపీ నాయకులు గురువారం స్వాతంత్ర్య దినోత్సవం రోజు ముసుగు తొలగించారు. వెంటనే కాంగ్రెస్ నాయకులు వచ్చి మళ్లీ ముసుగు వేశారు. దీంతో పీవీకి అవమానం చేశారంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.

విగ్రహం నిర్మించిన నాయకుడు పోలూరు పురుషోత్తం మరణించడంతో విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం జరగక దశాబ్దంన్నరగా పీవీ విగ్రహం ముసుగుతోనే ఉంది. దీన్ని నిర్మించిన పురుషోత్తం పీవీ కుమారుడితో ఆవిష్కరించాలని అప్పట్లో ఆశించారు. కాని నెరవేరలేదు. ఆతర్వాత ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మధిర వచ్చినప్పుడు విగ్రహాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించేందుకు ప్రయత్నించిన నేరవేరలేదు. అనంతరం ఎవరూ పట్టించుకోక దశాబ్దన్నరకాలంగా పీవీ విగ్రహం ముసుగు వీడలేదు. దీనిపై ప్రజల్లోనూ పీవీని అవమానిస్తున్నారంటూ విమర్శలు సైతం వినిపించాయి.

ఇంతకాలం కాంగ్రెస్ పార్టీకూడా పట్టించుకోలేదు. ఈక్రమంలో ప్రధాని జాతీయ నాయకులను గౌరవిస్తూ స్మరించుకోవాలని పిలుపునివ్వడంతో అందులో బాగంగా బీజేపీ నాయకులు పీవీ విగ్రహం వద్ద శుభ్రం చేసి గురువారం విగ్రహం ముసుగు తొలగించారు. దాంతో కాంగ్రెస్‌పార్టీకి చెందిన విగ్రహ నిర్మాణ నాయకురాలు మేకల లక్ష్మి, కటుకూరు శ్యామలరావు ఆధ్వర్యంలో పలువురు ముందుకొచ్చి విగ్రహాన్ని మేమే ఆవిష్కరించుకుంటామని కాంగ్రెస్ నాయకులను డిసెంబర్‌లో పిలిచి ఆవిష్కరించుకుంటామని చెప్పి మళ్లీ ముసుగు వేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఈ రాజకీయాలతో ఆయనను అవమానపరుస్తున్నారని విమర్శిస్తున్నారు.

మధిర బ్రాంచి కెనాల్‌కు సాగునీరు



కల్లూరు, ఆగష్టు 15 కల్లూరు జలవనరుల శాఖ సర్కిల్ మధిర బ్రాంచి కెనాల్‌కు సంబంధిత అధికారులు ఎట్టకేలకు సాగర్‌నీరు అందిస్తున్నారు. సాగర్ జలాల విడుదలలో జాప్యంపై బుధవారం ఆంధ్రజ్యోతిలో సాగర్‌లో పుష్కలంగా సాగర్ నీరు అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఎట్టకేలకు జలవనరులశాఖ అధికారులు స్పందించారు. దీంతో పాలేరు రిజర్వాయర్ నుంచి కల్లూరు సర్కిల్‌లోని మధిర బ్రాంచి కెనాల్‌కు గురువారం 74 కిమీ రెగ్యులేటర్ నుంచి 820 క్యూస్కెలకు పైగా సాగు నీరు సరఫరా చేస్తున్నారు. దీంతో మధిర బ్రాంచి కెనాల్ పరిధిలో 22 కిమి వెన్నవల్లి వద్ద గల రెగ్యులేటర్ దాటి ఆంధ్రా ప్రాంతానికి కూడ సారు నీరు పారుదల అవుతున్నాయి.

విద్యుత్ తీగలకు జెండా కర్ర తగిలి ఒకరికి తీవ్రగాయాలు

టేకులపల్లి, ఆగస్టు 15: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా వందనానికి ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో విద్యుత్ తీగలకు జెండా కర్ర(ఐరన్‌పైపు) తగిలి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద గురువారం జరిగింది. టేకులపల్లిలోని ఎస్‌బీఐ బ్యాంకు భవనంపైన ఆ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ వద్ద అసిస్టెంట్‌గా ఓట్‌సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న కారెపల్లి మండలం రేలకాయలపల్లి గ్రామానికి చెందిన కేలోత్ నరేష్ జెండా వందనం కోసం ఏర్పాట్లు చేస్తున్నాడు. ఈక్రమంలో ఆయన జెండా కర్రను తీసెకెళ్లుతుండగా ఆ కర్ర బ్యాంకు భవనంపై నుంచి వెళుతున్న హైపవర్ విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. వెంటనే అక్కడ ఉన్న బ్యాంకు సిబ్బంది నరేష్‌ను కొత్తగూడెం ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ఖమ్మం తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రఘునాథపాలెం, ఆగస్టు 15: మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. వివరాల ప్రకారం.. గణేశ్వరానికి చెందిన భూక్యా శ్రీకాంత్(26) నాలుగు నెలల క్రితమే వివాహం జరిగింది. మద్యానికి బానిసై బుధవారం గ్రామానికి సమీపంలో ఉన్న వ్యవసాయ భూమిలోకి వెళ్లి క్రిమి సంహారక మందు తాగాడు.

విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

ఘనంగా సండ్ర జన్మదిన వేడుకలు

సత్తుపల్లిరూరల్, ఆగస్టు15: జనహృదయ నేత సండ్ర వెంకటవీరయ్య పుట్టినరోజు సందర్భంగా గురువారం తెల్లవారుజామున సత్తుపల్లి మునిసిపల్ కార్మికులకు చైర్మన్ కూసంపూడి మహేష్ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం సండ్ర క్యాంప్ కార్యాలయం లో పంద్రాగస్టు వేడుకలలో పాల్గొన్నారు. సండ్ర బర్తడే సందర్భంగా భారీ కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు.

కల్లూరు: కల్లూరులో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ సెంటర్‌లో పార్టీ మండలాధ్యక్షుడు పాలెపు రామారావు, నాయకులు కట్టా అజయ్‌కుమార్, బీరవల్లి రఘులు కేక్ కట్ చేసి సండ్రకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు ఆసుపత్రులలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, దేవరపల్లి భాస్కరరావు, బోబోలు లక్ష్మణరావు, ఎస్‌కే కమ్లి, కాటంనేని వెంకటేశ్వరరావు, పెడకంటి రామాకృష్ణ, కొరకొప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



దుస్తులు అందిస్తున్న మునిసిపల్ చైర్మన్ మహేష్



కల్లూరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సీఎం రేవంత్‌రెడ్డికి జర్నలిస్టుల వినతి

సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

కొత్తగూడెం, ఆగస్టు 15: సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ములకలపల్లి మండలం పూసుగూడెంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నో ఏండ్లుగా పరిష్కారానికి నోచుకోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ మెంబర్ దుద్దుకూరి రామారావు, జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

వాడవాడలా జాతీయ జెండా ఆవిష్కరణలు

పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

78వ స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడనా జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా పలు చోట్ల జాతీయ జెండాలతో నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు విచిత్ర వేషధారణలతో అలరించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని


దమ్మపేట కోర్టులో


భద్రాచలంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే


జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ పాటిల్


మణుగూరు ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే పాయం


మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో..


మణుగూరు కోర్టులో


భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో


దుమ్ముగూడెం తహసీల్దార్ కార్యాలయంలో


అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో


జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో


బీజేపీ జిల్లా కార్యాలయంలో..


పాల్వంచ భూసేకరణ ఉపకలెక్టర్ కార్యాలయం


భద్రాచలం దేవస్థానంలో


సుజాతనగర్ తహసీల్దార్ కార్యాలయంలో


పినపాక తహసీల్దార్ కార్యాలయంలో


మొండికుంట గ్రామపంచాయతీలో


కరకగూడెం తహసీల్దార్ కార్యాలయంలో..


టేకులపల్లి పోలీసు స్టేషన్‌లో..


గుండాల తహసీల్దార్ కార్యాలయంలో


మణుగూరు జీఎం కార్యాలయంలో..


టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో


బూర్గంపాడు న్యూ సెంచరీ పాఠశాల విద్యార్థులు


జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ: రేగా

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, ఆగస్టు 15: బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, అక్రమ అరెస్టులకు, బెదిరింపులకు భయపడమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించేందుకు విచ్చేసిన నాయకులను కొత్తగూడెం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించడం అప్రజాస్వామిక చర్యలకు నిదర్శనమన్నారు.

ఆందోళనకారుల అరెస్ట్

ఇల్లెందు, ఆగస్టు 15: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గోదావరి జలాలు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకు తరలించుకు పోతున్నారని ఆరోపిస్తూ.. గురువారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రాజెక్ట్ పంప్ హౌజ్‌ల కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు వెళుతున్న న్యూడెమోక్రసీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇల్లెందు పట్టణంలోని గోవింద్ సెంటర్ నుంచి ర్యాలీగా వెళుతున్న న్యూడెమోక్రసీ ఇరు గ్రూపుల నాయకులను సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, కే.సారంగపాణి, తుపాకుల నాగేశ్వరరావు తదితరులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇల్లెందు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు దిండిగల రాజేందర్, లక్కినేని సురేందర్‌రావు, సిలివేరు సత్యనారాయణ తదితరులను సీఎం కార్యక్రమానికి వెళ్లకుండా కొత్తగూడెంలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.

సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

జూలూరుపాడు, ఆగస్టు 15: సీతారామ జలాలను భద్రాద్రి జిల్లాలోని రైతులకు అందించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రాన్ని ఇచ్చేందుకు వెళుతున్న రైతుసంఘం జిల్లా నాయకులను పాల్వంచలో అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని నిరశిస్తూ జూలూరుపాడులో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ ఈ ప్రాంత రైతుల సమస్యలను, గోదావరి జలాల దోపిడిని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడానికి వెళుతున్న నాయకులను నిర్బంధించడం తగదని, అక్రమ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న నాయకులను జూలూరుపాడు ఎస్సై రాణాప్రతాప్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి. చందర్‌రావు, కనకరత్నం, ఇస్రా, మౌలాలి, అభిమిత్ర తదితరులు పాల్గొన్నారు.

వంటా వార్పుతో నిరసన

దుమ్ముగూడెం, ఆగస్టు 15: జనజాగరణలో భాగంగా ములకపాడు సీపీఎం కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి తెలంగాణా రైతు సంఘం ఆధ్వర్యంలో వంటా వార్పుతో నిరసన తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించి 77 ఏళ్ల గడిచినప్పటికీ వ్యవసాయ కార్మికుల బతుకుల్లో మార్పు రాలేదని సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ ఆరోపించారు. కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. చంద్రయ్య, శ్రీనుబాబు, సమ్మక్క, సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం కోసం 30 కి.మీ. ప్రయాణం

దుమ్ముగూడెం, ఆగస్టు 15: మండల కాంగ్రెస్ నాయకుడు కనుబుద్ది దేవా రక్తదానం చేసేందుకు గురువారం ముప్పై కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. చర్ల మండలానికి చెందిన వెట్టి కృష్ణకు అత్యవసరంగా ప్లేట్‌లేట్స్ ఎక్కించడం అవసరమని తెలుసుకొని స్పందించిన దేవా తన స్వగ్రామం కె.లక్ష్మీపురం నుంచి భద్రాచలం వెళ్లి మరీ రక్తదానం చేశాడు. పలు పార్టీల నాయకులు దేవాను అభినందించారు.

పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ

చుంచుపల్లి, ఆగస్టు 15: రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సుదీర్ఘకాలం ప్రిన్సిపాల్‌గా, జిల్లా పాలిసెట్ కన్వీనర్‌గా కొనసాగిన బి.నాగమునినాయక్ బదిలీ అయ్యారు. అబ్దుల్లాపూర్ మెట్‌లోని ఎస్‌జీఎం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా బి.కరుణకుమార్‌ను నియమిస్తూ కమిషనర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ శ్రీదేవసేన గురువారం ఉత్తర్వులను విడుదల చేశారు. ప్రస్తుతం రుద్రంపూర్ కళాశాలలోనే మైనింగ్ విభాగంలో హెచ్‌వోడీగా విధులు నిర్వహిస్తున్న కరుణకుమార్‌కు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగించారు.

గోదావరి జలాలను అందించాలి

వినోభానగర్ లింక్ కెనాల్ వద్ద సీపీఎం ధర్నా

జూలూరుపాడు, ఆగస్టు 15: సీతారామ ప్రాజెక్ట్ డిజైన్‌ను మార్చి రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాలను భద్రాద్రి జిల్లా రైతులకు అందించకుండా ఖమ్మం జిల్లాకు తీసుకువెళ్లి భద్రాద్రి రైతులకు అన్యాయం చేస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేష్ ఆరోపించారు. భద్రాద్రి జిల్లా రైతులతో పాటు జూలూరుపాడు మండలానికి సీతారామ ద్వారా గోదావరి జలాలను అందించాలని కోరుతూ గురువారం మండలంలోని వినోభానగర్ గ్రామంలోని లింక్ కెనాల్ వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ నిర్మాణంతో భద్రాద్రి జిల్లాలోని రైతులు వేలాది ఎకరాల భూములను కొల్పోయినప్పటికి ఆ రైతులకు సాగునీటిని అందించకుండా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కుట్రపూరితంగా వ్యవహరించి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించుకుపోవటం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి జిల్లాలోని రైతులకు సాగునీటిని అందించే విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్యాయం చేసి గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో కలిపేందుకు పంపు హౌజ్‌లను ఆయన ప్రారంభించటం తగదన్నారు. భద్రాద్రి జిల్లాను ఎడారిగా మార్చి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని అన్నారు. భద్రాద్రి జిల్లాలోని రైతులకు జలాలను అందించిన తర్వాతే మిగిలిన నీటిని ఖమ్మం జిల్లాకు తీసుకువెళ్లాలని, లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాణోత్ ఇస్రా, గార్లపాటి వెంకటి, బి. అభిమిత్ర, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

మంత్రి కోమటిరెడ్డికి ఘన స్వాగతం

అశ్వాపురం, ఆగస్టు 15: మండల పరిధిలోని బీజీ కొత్తూరు వద్ద నిర్మించిన సీతారామా ప్రాజెక్ట్ మొదటి దశ పంప్‌హౌస్ ప్రారంభకార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డికి గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ పాటిల్ పుష్పగుచ్ఛం అందజేశారు. ఆర్డీవో దామోదర్‌రావు, అశ్వాపురం తహశీల్దార్ స్వర్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొన్నారు.

భారీ బందోబస్తు

సీతారామా ప్రాజెక్ట్ మొదటి పంప్‌హౌస్ ప్రారంభ సందర్భంగా బీజీ కొత్తూరు వద్ద మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు.


స్వాగతం పలుకుతున్న ఇరిగేషన్ కార్యదర్శి ప్రశాంత్

మంత్రి కోమటిరెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు నిర్వహించనుందన్న సమాచారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్పెషల్‌పార్టీ పోలీసులతో భద్రత చేపట్టారు.

'మదర్' ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

బూర్గంపాడు, ఆగస్టు 15: బూర్గంపాడు మండల పరిధిలోని బుడ్డగూడెం పాఠశాల విద్యార్థులకు మదర్ ఎన్జీవో వ్యవస్థాపకులు మాగంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యను క్రమశిక్షణతో అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతోపాటు, వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. మొక్కలతో పర్యావరణం పరిరక్షించబడుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు తాటి వీరాంజనేయులు, ఉపాధ్యాయులు ఈశ్వర్, రవి, గ్రామపెద్దలు పుల్లయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు నీటిని అందించాలి

అశ్వారావుపేట, ఆగస్టు 15: సీతారామ ప్రాజెక్టు ద్వార తరలించే గోదావరి జలాలను ముందుగా జిల్లా రైతులకు అందించిన తరువాతే ఇతర ప్రాంతాలకు తరలించాలంటూ గురువారం సీపీ ఐ (ఎంఎల్) ప్రజాపంధా అనుబం ధ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వంశీ డిమాండ్ చేసా రు. ఈ మేరకు గురువారం సీతారామ పంపుహౌస్‌ను ప్రారంభించేందుకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని కలసి వినతి పత్రం ఇచ్చేందుకు కార్యక్రమం వద్దకు చేరుకునే ప్రయత్నం చేసారు. వారిని గేటువ ద్దే పోలీసులు అడ్డుకోవడంతో అక్క డే రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేసారు. దీంతో పోలీసులు రైతు సంఘ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

